
PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 61 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ క్విజ్ నిర్వహణ



3లో

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



6లో



# ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు మిగతా2లో...

## భారతీయ విద్యాభవన్
# తరహాలో స్కూళ్లు

- మౌలిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశించారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి మిగతా2లో...

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్

**ఖమ్మం,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలు తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు.



మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి మిగతా2లో...

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

- వలసదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం



**న్యూయార్క్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా మిగతా2లో...

# సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

- 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్
- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా




2లో

# రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మిగతా2లో...

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

- శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్




2లో

## వెలుగుమట్ల బాధితులకు
# న్యాయం చేస్తాం

- వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే
- మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూములని కులగొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు

మిగతా2లో...

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం




**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూ బాబా ద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, మిగతా2లో...

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక్క మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు అన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పు జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరఫున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

# నిందితులను అరెస్టు చేయండి.. పసికందు మృతి ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్సీ

**నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని**

**జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశం**

**బాధితులకు రక్షణ కల్పించి వెంటనే**

**పరిహారం ఇవ్వండి**




**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో చోటుచేసుకున్న కులవివక్ష దాడి, పసికందు మృతిపై జాతీయ మావనహక్కుల క మిషన్ తీవ్రంగా స్పందించింది. ఘటన జరిగి ఇన్నిరోజులైనా నిందితులను అరెస్టు చేయకపోవడంలో పోలీసుల నిర్లక్ష్యంపై జోక్యం చేసుకున్నది. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పసికందు మరణంపై అద్వకేట్ వినోద్ హిందుస్థానీ(దామెర వినోద్‌కుమార్) దాఖలు చేసిన ఫిర్యాదుపై క మిషన్ స్పందించింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను 4 వారాల్లోగా సమర్పించాలని ఆదేశిస్తూ నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు ఇచ్చింది. ఫిబ్రవరి 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబంపై అమాను ష దాడి జరిగింది. బాధితుల ఫిర్యాదు ప్రకా రం.. కులం కారణంగా ఆలయంలోకి ప్రవేశా న్ని నిందితులు నిరాకరించారు. ఈ క్ర మం లో బాధితులపై దాడి చేయడమే కాకుండా, రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొకడంతో శిశువు మరణించింది. **పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..** చట్టాన్ని బాధితుల పక్షాన అమలు చేయాల్సిన పోలీసులు తీవ్రంగా విఫలమయ్యారని అద్వకేట్ వినోద్ హిందుస్థానీ తన ఫిర్యాదు లో పేరొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్ఐఆర్ నమోదుకు నిరాకరించారని ఆరోపించా రు. ఈ చర్యలు రాజ్యాంగ రక్షణను, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడమేనని ఎన్‌హెచ్‌ఆర్సీ గుర్తించి ఆదేశాలు జారీ చేసిం ది. పోలీసుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతోపాటు పరిహారం అందించాలని కమిషన్ ఆదేశించింది. **కారకులపై చర్యలు తీసుకోండి: హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు బీఆర్ఎస్ నేత ఉపేంద్ర లేఖ**కుమ్మెర ఘటనలో రెండు నెలల పసికందు మృతికి కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను బీఆర్ఎస్ నేత ఉపేంద్ర కోరారు. ఈ మేరకు గురువారం చీఫ్ జస్టిస్‌కు లేఖ రాసినట్టు ఒక ప్రకటన విడుదల చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణం వెలుగుచూసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఉపేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితు లయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్య దర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది. పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర – మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ – మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ – నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా – జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ – టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ – టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ – మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్– రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ – మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ – భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి – హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా – మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి – లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి – యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ – నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

# రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతన ంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్ర మాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాల యం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

# ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఃగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి.రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టాగంట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

# సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు

**అమరావతి,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను మంగళగిరి డీజీపీ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు. చిన్నారులపై లైంగిక నేరాల నివారణెళి లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ – 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్ (ఃక్షా) నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే


**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్–1, 171 మంది గ్రూప్–2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతు న్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.

# సిఎం రేవంత్‌తో హిమాచల్ మంత్రి భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో వైభవంగా 'జాతీయ సైన్స్ దినోత్సవ' వేడుకలు

**హన్మకొండ: ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల (KGC)లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వినూత్న రీతిలో సైన్స్ రంగోలి (ముగ్గుల) పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలను ప్రతిబింబించేలా అద్భుతమైన చిత్రాలను రంగవల్లులుగా తీర్చిదిద్దారు.ప్రతి ముగ్గును పరిశీలించిన ప్రిన్సిపాల్కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ గారు ఈ ప్రదర్శనను సందర్శించారు. ఆయన ప్రతి ముగ్గు దగ్గరకు వెళ్లి, ఆ చిత్రంలోని శాస్త్రీయ విశేషాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో



దోహదపడతాయని, సైన్స్ పట్ల అవగాహన పెంచుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సమన్వయకర్తల పర్యవేక్షణ ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ కిషోర్ కుమార్ మరియు రఘు గారు అత్యంత క్రమశిక్షణతో నిర్వహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల విద్యార్థుల అవగాహనను, ఆలోచనా దృక్పథాన్ని మెరుగుపరచడమే ఈ రంగోలి పోటీల ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.ఈ వేడుక




ల్లో కళాశాల అధ్యాపకులు దినేష్, కోమల్, పల్లవి, శ్రీనివాస్, సమ్మయ్య, శ్యామ్ మరియు ఇతర ఫ్యాకల్టీ సభ్యులు చురుగ్గా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.సైన్స్ సిద్ధాంతాలు, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష పరిశోధనలపై ముగ్గుల ప్రదర్శన. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంచే విధంగా సాగింది.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ పోటీల్లో పాల్గొనడానికి పేర్ల నమోదుకు నేడే చివరి రోజు..

**- ఆసక్తి కలిగిన క్రీడాకారులు , టీంలు పేర్లు నమోదు చేసుకోవాలి...**

**- ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గుజ్జు శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి...**




**కరీంనగర్ జిల్లా,ఫిబ్రవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ పోటీల్లో పాల్గొనడానికి పేర్లు నమోదు చేసుకోవడానికి శు క్రవారం సాయంత్రం వరకు అవకాశం ఉందని,ఆసక్తి కలిగిన క్రీడాకారులు, టీంలు పేర్లు నమోదు చేసుకోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోఆర్డినేటర్స్ గుజ్జు శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి లు ఓ ప్రకటనలో తెలిపారు. ఖేలోఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్న పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ ప్రోగ్రాం నిర్వహించాలని తలపెట్టారని, ఆ కరెంట్ ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ యువతి యువకులకు ఈ ప్రోగ్రాం ఓ మంచి వేదిక అవుతుందన్నారు. మార్చ్ ఒకటి నుండి 3 వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయిలో, మార్చి 5 నుండి 7 వరకు పార్లమెంటు స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందని, మార్చి 8న కరీంనగర్లో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. పార్లమెంటు పరిధిలో జరిగే క్రీడల్లో పాల్గొనాలనుకునే టీంలు, క్రీడాకారులు మరింత సమాచారం కోసం 9866406565, 98669 04669 చరవాణి నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గళం విప్పండి...

**- డంపు యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి..**

**- హుజురాబాద్ బిజెపి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**

**హుజురాబాద్,ఫిబ్రవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం గళం విప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బీజేపీ కౌన్సిలర్లకు సూచించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ కి ఎన్నికైన నూతన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం గురువారం రోజున జరిగింది. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కౌన్సిలర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీ అధికార పగ్గాలు కాంగ్రెస్ కు పట్టణ అభివృద్ధి పట్ల తగిన చిత్తశుద్ధి లేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ల అయినా హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్





చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష స్థానంలో బిజెపి కౌన్సిలర్లే ప్రజలకు బాటగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం, పట్టణాభివృద్ధి కోసం నిరంతర కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో ( సిరసపల్లి గ్రామం ) డంపు యార్డు ఏర్పాటు ప్రతిపాదన ను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు ఉమ్మడి జిల్లా పరిధిలోనీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించిన మొత్తం చెత్తను ఇక్కడి ప్రాంతానికి తరలిస్తే హుజురాబాద్ భవిష్యత్తుకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉందన్నారు. నేషనల్ హైవే కు, హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో,సిరసపల్లి గ్రామం వద్ద దంపు యార్డ్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ప్రజల ను, హుజురాబాద్ భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దంపు యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విరమించుకోకపోతే ప్రజా పోరాటం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కౌన్సిలర్లు కోలుగురి సుమలత సుమన్, దామెర అనూష, అనురాగ్ పంజాల మనోజ్ ,తూర్పాటి లక్ష్మి, దుర్గ రాజు, కొండ ప్రశాంతి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి మాజీ కౌన్సిలర్లు పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిల భవనాల్లో చదువు..! గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

**● ఏటూరునాగారంలో ఎస్ఎఫ్ఐ ఘాటు హెచ్చరిక**

**ఇప్పటికైనా అధికారులు మేల్కోవాలి**

**ఏటూరునాగారం,ఫిబ్రవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం డివిజన్ పరిధిలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ మండలాల్లో నిర్వహించిన సర్వేలో అనేక కీలక సమస్యలు వెలుగులోకి వచ్చాయని



తెలిపారు.ప్రత్యేకంగా వెంకటాపురం మండలంలోని పలు ఆదివాసీ గిరిజన పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు లేక భవనాలు శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. తరగతి గదులు కూలిపోతాయేమో అన్న భయంతో విద్యార్థులు చదువుకోవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. మౌలిక వసతుల లేమితో పాటు, భద్రతా ప్రమాణాలు కూడా పూర్తిగా లోపించాయని విమర్శించారు. ఈ సమస్యలను తల్లిదండ్రులు, స్థానికులు ఏటీడబ్ల్యూ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడు

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో 'తెలంగాణ ఎకానమీ' సర్టిఫికెట్ కోర్స్ ఘనంగా ప్రారంభం, విద్యార్థులకు సమగ్ర ఆర్థిక అవగాహన లక్ష్యం




**హనుమకొండ : ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో ఆర్థికశాస్త్ర విభాగం నిర్వహిస్తున్న "తెలంగాణ ఎకానమీ" సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం కళాశాలలో ఘనంగా నిర్వహించబడింది. ఈ



కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.+. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాళ్లు డా. కె. రజనీ లత, డా. డి. రాజశేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించడంలో ఈ సర్టిఫికెట్ కోర్స్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం జరిగిన ఆర్థికాభివృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, సంక్షేమ పథకాలు వంటి అంశాలను ఈ కోర్స్ ద్వారా లోతుగా అధ్యయనం చేయవచ్చని పేర్కొన్నారు.ఆర్థికశాస్త్ర విభాగాధిపతి డా. ఎం. రవీందర్ మాట్లాడుతూ, ఈ కోర్స్ డిగ్రీ విద్యార్థులు అందరికీ ఎంతో ఉపయోగకరమై, పోటీ పరీక్షలు మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర ఫ్యాకల్టీ సభ్యులు డా.వెంకట రమణ, డా.వెంకన్న, డా.మాలతీలత పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోర్స్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ క్విజ్ నిర్వహణ




**హనుమకొండ : ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఈనెల 28న జరగనున్న జాతీయ విజ్ఞాన దినోత్సవం ( నేషనల్ సైన్స్ డే ) పురస్కరించుకొని డిగ్రీ విద్యార్థుల కోసం సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన, విజ్ఞానాభిరుచి పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రజనీలత మాట్లాడుతూ, "మన నిత్యజీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తోంది. జీవుల మనుగడకు, అభివృద్ధికి, ఆరోగ్యానికి అవసరమైన అనేక అంశాలను సైన్స్ అందిస్తోంది. శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థిలో పెంపొందాలి" అని పేర్కొన్నారు.ఈ క్విజ్ కార్యక్రమం వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. ఈ. కోమల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో జీవశాస్త్ర విభాగాధిపతి డా. దినేష్, సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డా. పల్లవి, జీవసాంకేతిక విభాగాధిపతి డా. కిషోర్ కుమార్ పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు డా. శ్యాంప్రసాద్, డా. యుగంధర్, డా. సమ్మయ్య, డా. ఘనసింగ్, డా. నరేందర్, డా. గాంధీ, డా. రఘు, డా. స్వామి, డా. రాజయ్య, డా. కె. సమత తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు త్వరలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తిని పెంపొందించడంలో దోహదపడతాయని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని సత్కరించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

**● క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు**



**ఉప్పల్ ఫిబ్రవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.నూతన కమిటీ స్నేహబంధంతో, సమన్వయంతో సమర్థంగా పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కోతి రాంపూర్ అంగన్వాడీ కేంద్రాల చైర్‌పర్సన్‌లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య





**కరీంనగర్,ఫిబ్రవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ కోతి రాంపూర్ పరిధిలోగల అంగన్వాడి కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్,పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్యలను ఎన్నుకున్నారు. అంగన్వాడీల బలోపేతం, పర్యవేక్షణ కోసం స్థానిక కార్పోరేటర్ల ఆధ్వర్యంలో నూతన కమిటీని గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. 39 డివిజన్ మాసం గణేష్ 9వ డివిజన్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య ఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో ఏఎన్ఎం గర్భిణీ పిల్లల తల్లులు కిషోర్ బాలికలు సైన్స్ టీచర్ వివో ప్రతినిధి కమిటీ సభ్యులుగా , అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్ గా కొనసాగనున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం ,ప్రీస్కూల్ పిల్లల ప్రీ స్కూల్ పిల్లల అవసరాల నిమిత్తం వారికి తగిన సహాయం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కోతిరాంపూర్ ,పోచమ్మ వాడ అంగన్వాడి అంగన్వాడీ టీచర్లు కే స్వరూప కే శ్యామల పీ సరిత తదితరులు పాల్గొన్నారు.


## కరీంనగర్‌లో ఘనంగా కరీముల్లా షా సహాబ్ 169వ ఉరుసు ఉత్సవాలు...



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని ప్రఖ్యాత సూఫీ సంత్ హజ్రత్ కరీముల్లాషా సహాబ్ రహమతుల్లా అలైహి వారి 169వ వార్షిక ఉరుసు ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం రాత్రి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలమ్ హాజరై దర్గా వద్ద ప్రత్యేక దువా చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, దర్గా ముతవల్లి సులేమాన్ మన్సూర్ తవక్కలి, ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హాఫీజ్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా దర్గా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పారాయణం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దువా చేశారు. ఈ ఉరుసు ఉత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు.

## పుంగనూరు న్యాయస్థానం ఏజీపీగా సురేష్ బాబు నియామకం

**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 26 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**పుంగనూరు న్యాయస్థానంలో ఏజీపీగా చౌడేపల్లికి చెందిన బూరగల సురేష్ బాబు నియమితుల య్యారు. మండల కేంద్రమైన చౌడేపల్లికి చెందిన ఆయన పుంగనూరు న్యాయస్థానంలో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తు న్నారు. ఆయనను అన్నమయ్య జిల్లా పుంగనూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ,) గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయవాది సురేష్ బాబు, మూడు సంవత్సరాలు పాటు ఏజీపీగా కొనసాగు తారని ఉత్తర్వులు జారీ చేశారు. ఏజీపీగా బాధ్యతలు చేపట్టనున్న ఆయనను న్యాయవాదులు, స్థానికులు అభినందించారు.



## కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా: భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్...







**కరీంనగర్,ఫిబ్రవరి26(పీసీడబ్ల్యూన్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం,కనీస వేతనాల పెంపు లేకపోవడం,కార్మికుల సామాజిక భద్రతా హక్కుల పరిరక్షణలో లోపాలు వంటి అంశాలపై ఈ నిరసన ప్రదర్శన, ధర్నా కార్యక్రమం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్,తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూబీడీ కార్మికుల హక్కులు కాపాడాలని,బీడీ కార్మికుల వేతనాలు పెంచాలని,అన్ని రంగాల్లో కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని,ఆశ,అంగన్వాడీ కార్యకర్తల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాల పెంపు భద్రతా పథకాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలం. కానీ ప్రభుత్వాలు పట్టించుకున్న పరిస్థితుల్లో లేవు, ఈపీఎస్ 95 పెన్షనర్లకు రూ 7500 లకు పెంచాలి, ఈ ఎఫ్ పి ఓ కనీస వేతన పరిమితిని పెంచాలని, కరీంనగర్లో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్. చేశారు,ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు,రైస్ మిల్ కార్మికులు,స్ట్రీట్ వెండర్స్, బి ఎం ఎస్ కార్యకర్తలు,బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్,నక్క అరుణ్,ఆకుల తిరుపతి,మధుకర్, రాజేశం,సుమతి,స్వప్న,అనసూర్య,లక్ష్మి,అనిత తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి







**తిమ్మాపూర్,ఫిబ్రవరి26(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ధర్మకర్తలు,అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్మించిన ప్రహారీ గోడను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నల్లగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు-జాతరకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బండారుపలెల్లి లక్ష్మణ్, కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్, ధర్మకర్తలు గాజుల అంజయ్య, బుత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం చారి, జినుక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మల్లేశం, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి మామిడి అనిల్ తోపాటు పలువురు ధర్మకర్తలు పాల్గొన్నారు.

**ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే హాజరు:** గంగాధర మండలం చిన్న ఆచంపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాలయంలో సీతారామ,లక్ష్మణ, ఆంజనేయ సహిత నవగ్రహ ధ్వజస్తంభ శిఖరం ప్రతిష్ఠ మహోత్సవానికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్య క్షుడు పురం రాజేశం, పార్టీ నాయకులు రామిడి రాజిరెడ్డి, చెల్లోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్





**ఏనుకూరు, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలోని ప్రాథమిక పాఠశాలలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు, మధ్యాహ్న భోజన పథకం, మౌలిక సదుపాయాల పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా ఈసిఆర్ అమలు స్థితిని సమీక్షిస్తూ పాఠశాల వారీగా వివరాలు ఆరా తీశారు.విద్యార్థులతో నేరుగా ముచ్చటించి వారి అభ్యాస స్థాయి, పాఠ్యాంశాల అవగాహనపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. బోధనా సిబ్బందితో సమావేశమై బోధనా విధానాలు, హాజరు శాతం, రికార్డుల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని గుర్తించి, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన పిల్లలకు అదనపు బోధన అందించాలని ఆదేశించారు.పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచేందుకు సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ఘన సన్మానం

- కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసంలో ఆత్మీయ భేటీ



**కల్లూరు, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాస గృహంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆత్మీయ భేటీ గురువారం జరిగింది. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కల్లూరులో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసానికి వెళ్లి ఆత్మీయంగా కలుసుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాన శిష్యుడిగా, ఏన్కూరు మండల ఇన్‌చార్జిగా పనిచేసిన కాటేపల్లి కిరణ్ కుమార్ సేవలను ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి చేసిన కృషిని స్మరించుకుంటూ కల్లూరుకు వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా ఇంటికి వెళ్లి కలుసుకో వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి కిరణ్ కుమార్, ఆయన అనుచరులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఏ సందర్భంలోనైనా తప్పకుండా కిరణ్ కు అందుబాటులో ఉంటానని అన్నారు. ఇ భేటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి నాయకులు ఐక్యత ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఏఎంసీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం, మండల అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, ప్రముఖ కాంట్రా క్టర్ అనివిరెడ్డి గుగులోత్ ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు అఫ్రోజ్, చందు నాయక్, మోటమర్రి ప్రభా కర్, మోటమర్రి శ్రీను సమీర్ లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కాటేపల్లి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ విప్లవంతో మారిన ప్రపంచ గతి: పల్లె యాప్ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి








**కరీంనగర్,ఫిబ్రవరి26(పిసిడబ్ల్యూ న్యూస్):** డిజిటల్ విప్లవంతో ప్రపంచ గతి మారిపోయిందని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ లో వి.సాయి సుమంత్ నేతృత్వంలో నూతనంగా రూపొందించిన పల్లె యాప్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్నెట్ వల్ల ప్రపంచమే కుగ్రామంగా మారిపోయిందని, స్థానిక వార్తలతోపాటు దేశ,అంతర్జాతీయ వార్తలు,విశేషాలను అప్పటికప్పుడు తెలుసుకోగలుగుతున్నామన్నారు. వర్తమానాన్నే కాదు భవిష్యత్తును కూడా ప్రభావితం చేసేంతంగా ఇంటర్నెట్ మార్పు తెచ్చిందన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్ని డిజిటల్ మయంగా మార్చేశాయన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా పల్లె యాప్ ను సాయి సుమంత్ రూపొందించడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ వార్తా విశేషాలతోపాటు విద్య,ఉద్యోగావకాశాలపై విద్యార్థులు, నిరుద్యోగులకు, విద్యార్థులకు సమాచరం,చిరు వ్యాపారులకు అడ్వర్టయిజింగ్, పోస్టర్ల తయారీకి సంబంధించిన సమాచారాన్ని పల్లె యాప్ ద్వారా అందించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి, కరీంనగర్ నియోజవర్గ మాజీ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, 27వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్ లో గురువారం జరిగిన కే.ఎస్. అనంతాచార్య కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఏటూరునాగారంలో వైభవంగా నూతన గృహప్రవేశం

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు దంపతులు



**ఏటూరునాగారం ఫిబ్రవరి26(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతన గృహప్రవేశ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఏటూరునాగారం సర్పంచ్ శ్రీమతి కాకుల మర్రి శ్రీలత ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.నూతన గృహానికి చేరుకున్న సర్పంచ్ దంపతులకు గృహ యజమానులు మరియు కుటుంబ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీలత లక్ష్మణ్ బాబు కలిసి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గృహస్తులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, కాకుల మర్రి ప్రదీప్ రావు, పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు దంపతులు, తాటి కృష్ణయ్య, చిట్టిమల్ల సమ్మయ్య, బస్టాండ్ బాబా, నూతి రమేష్, ఖాతా యాదగిరి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉదయిస్తున్న వాగ్ధానాలు

రాలుతున్న ప్రతి గింజ
చెట్టుకు వాగ్ధానం చేస్తుంది
విత్తనమై మొలకెత్తుతానని....
రగులుతున్న ప్రతి సమస్య
బాధితులకు వాగ్ధానం చేస్తుంది
పరిష్కారాన్ని చూపిస్తానని....
తెగిపడిన ప్రతి నక్షత్రం
ఆకాశానికి వాగ్ధానం చేస్తుంది
ఆరిపోనీ వెలుగై ప్రకాశిస్తానని....
కూలుతున్న ప్రతి చెట్టు
భూమికి వాగ్ధానం చేస్తుంది
నేలను సారవంతం చేస్తానని....
పచ్చని ప్రతి పంట చేను
రైతుకు వాగ్ధానం చేస్తుంది
ప్రజలందరి ఆకలి తీరుస్తానని....
ఎగురుతున్న ప్రతి పక్షి
పంట చేనుకు వాగ్ధానం చేస్తుంది
చీడ పురుగులను సంహరిస్తానని
వాయువు ఆయువై
సకల జీవరాశులకు వాగ్ధానం
చేస్తుంది. ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలో
ఊపిరై ఉంటానని....
జోరు వానై కురుస్తున్న నీరు
నేలకు వాగ్ధానం చేస్తుంది
మట్టి పొత్తిళ్ళలో విత్తుకు ప్రాణం
పోస్తానని....
జీవ కారకాలు (పంచ భూతాలు)
ప్రకృతికి వాగ్ధానం చేస్తున్నాయి
పాలక వర్గ విధ్వంస విధానాలను
ధ్వంసం చేస్తామని....
అమరుల ఆశయం
ఆయుధానికి వాగ్ధానం చేస్తుంది
ఆధిపత్యాన్ని అంతం చేస్తానని....
గడిచిన గతం
వర్తమానానికి వాగ్ధానం చేస్తుంది
రేపటి రోజునై తప్పక వస్తానని....
చిగురించిన ప్రశ్నాంకురం
ప్రపంచానికి వాగ్ధానం చేస్తుంది
ప్రగతి మార్గాన్ని నిర్మిస్తానని
విప్లవ బిగి పిడికిల్లు
బాదిత ప్రజానికి వాగ్ధానం చేస్తున్నాయి
విశ్వ జన సంఘర్షణతో అమరుల కల
సాకారం చేస్తానని....



విశ్వ జంపాల, న్యాయవాది,
విశ్వ సమాజం వ్యవస్థాపకులు,
మొబైలు : 7793968907

# గ్రామీణ వైద్యుల ఐక్యతే భవిష్యత్‌కు భరోసా

- తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకటేశ్వర్లు (బివిఆర్), వి. వీరాచారి
- ఈ నెల 28న ఖమ్మంలో సంఘం సిల్వర్ జూబ్లీ జిల్లా మహాసభ



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామీణ వైద్యుల ఐక్యతే భవిష్యత్ కు భరోసా అని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకటేశ్వర్లు (బివిఆర్), వి. వీరాచారి లు అన్నారు. గురువారం తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ముఖ్యుల సమావేశం ఖమ్మం నగరంలో జరిగింది. తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25వ జిల్లా మహాసభ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఈ నెల 28వ తేదీ శనివారం ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ సిల్వర్ జూబ్లీ వేడుకల మహాసభను విజయవంతం చేయడం ప్రతి గ్రామీణ వైద్యుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ వైద్యులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎన్ఎంసీ దాడులు, మరోవైపు భవిష్యత్తుపై అనిశ్చితి కారణంగా భయాందోళన వాతావరణం నెలకొందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించి గ్రామీణ వైద్యుల హక్కులు, భద్రత, గౌరవాన్ని కాపాడుకోవాలంటే సంఘటిత పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. "నేను ఒక్కడినే వెళ్లకపోతే ఏమవుతుందిలే" అనే భావనను పక్కనపెట్టి ప్రతి గ్రామీణ వైద్యుడు తప్పనిసరిగా ఈ మహాసభకు హాజరై సంఘ బలాన్ని చాటాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. సిల్వర్ జూబ్లీ మహాసభ గ్రామీణ వైద్యుల ఐక్యతకు, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలవనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, కోశాధికారి ఎ. అమృతరావు, సహాయ ప్రచార కార్యదర్శి ఎం. రఘు, ఎస్. సోమశేఖర్, బి. నాగేశ్వరరావు, షేక్ జానీ తదితరులు పాల్గొని మహాసభ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.


# వెలుగుమట్ల బాధితులను కేటీఆర్ పరామర్శ... బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని భరోసా

- మీ అందరికీ ఇల్లనిచ్చే బాధ్యత నాదే ,వచ్చేది మన ప్రభుత్వమే: కేటీఆర్



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో గూడు కోల్పోయిన పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు గురువారం పరామర్శించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆయన, బాధితులకు ధైర్యం చెప్పి పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో సుమారు 800 కుటుంబాలకు చెందిన బడుగు వర్గాల వారు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే మంగళవారం ఉదయం అధికార పక్షానికి చెందిన కొంతమంది ప్రముఖుల ప్రోద్బలంతో, పోలీసుల సమక్షంలో పేదల గుడిసెలను నేలమట్టం చేయడం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. గూడు కోల్పోయిన కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర నాయకులు వెలుగుమట్లకు చేరుకుని నేలమట్టమైన గుడిసెలను పరిశీలించారు. బాధితులతో కలిసి నేలపై కూర్చొని సంఘీభావం ప్రకటించారు. అనంతరం సమీపంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన నిర్వాసితుల శిబిరాన్ని సందర్శించి, కుటుంబాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.విలేకరులతో మాట్లాడుతూ కేటీఆర్ ప్రభుత్వం చర్యలను తీవ్రంగా ఖండించారు. పేదలపై అకస్మాత్తుగా తీసుకున్న చర్యలు అమానుషమని, వారికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. గూడు కోల్పోయిన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ, చంద్రావతి, నాయకులు దిండిగాల రాజేందర్, ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు ,రాష్ట్ర నాయకుడు బొమ్మర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మణ్ రావు



**హైదరాబాద్ ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొలుగు రాణి మొలుగు సతీష్ కుమార్ ల కుమార్తె విశ్వని, సౌరల వీణ బ్రహ్మానందం ల కుమారుడు సాయి నిషాంత్ ల వివాహ వేడుక గురువారం నారపల్లి రుద్ర కన్వెన్షన్ లో జరిగింది. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు, కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ శుభ సందర్భంగా లక్ష్మణ్ రావు, శ్రీనివాస్ యాదవ్, అనిత, కిరణ్, దీక్షిత, తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన వధూవరులను సంతోషకరమైన, సంపన్నమైన మరియు సామరస్యపూర్వకమైన వివాహ జీవితం కోసం ఆశీర్వదించారు.


# వేడుకగా రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మణ్ కుమార్తె వివాహం





**హైదరాబాద్ ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజస్థాన్ హైకోర్టు జడ్జి జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ మధుమతి మున్నూరి దంపతుల కుమార్తె శ్రేయ వివాహం కీ.శే. కంఠం విశ్వేశ్వర రావు వాణిశ్రీ దంపతుల కుమారుడు పృధ్వీతో గురువారం హైదరాబాద్ లోని ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్స్ లో ఘనంగా జరింది. వివాహ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, మున్నూరుకాపు కుల సంఘాల ప్రతినిధులు, కుల ప్రముఖులు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ కాసుల వినోద్, కుటుంబ సభ్యులు, కొండూరు వినోద్ కుమార్, బందు మిత్రులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా నిలిచిన బీజేపీ..



**అంబేద్కర్ భవన్‌లో బాధితులకు అన్నదానం**

**మీకు న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుంది.**

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు భరోసా**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల వద్ద ఉన్న భూదాన్ బోర్డు స్థలంలో నివాసం ఉంటున్న నిరుపేదల గుడిసెలను ప్రభుత్వం తొలగించడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సర్వం కోల్పోయి, కళ్లెదుటే తమ గూడు చెదిరిపోవడంతో నిరాశ్రయులైన ఆ అభాగ్యులకు ప్రస్తుతం నగరంలోని టీటీడీసీ అంబేద్కర్ భవన్ ఆశ్రయం కల్పించింది. కట్టుబట్టలతో మిగిలి పసిపిల్లలు, వృద్ధులతో సహా ఆకలిదప్పులతో అలమటిస్తున్న ఆ బాధితుల కన్నీళ్లు తుడిచేందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. కడుపు నిండా భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆకలి తీర్చేందుకు బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు తక్షణమే స్పందించారు. గురువారం సాయంత్రం నేరుగా అంబేద్కర్ భవన్‌కు చేరుకున్న బీజేపీ ముఖ్య నాయకులు, నిరుపేదల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. బాధితులకు స్వయంగా తమ చేతుల మీదుగా అన్నదానం చేసి పెద్దదిక్కుగా నిలిచారు. భోజనంతో పాటు వారికి అవసరమైన స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించారు.ఆశ్రయం కోల్పోయి గుండెకోతతో ఉన్న తమను ఆదుకునే వారు లేరా అని ఎదురుచూస్తున్న తరుణంలో.. కష్టకాలంలో తమ ఆకలి తీర్చి, ధైర్యం చెప్పిన నాయకులకు బాధితులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వం అని బీజేపీ నేతలు ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా నిరూపించారు. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన ఈ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరవిల్లి రాజేష్ , కందుల శ్రీకృష్ణ , గడీల నరేష్ , రుద్ర ప్రదీప్, అనగాని రామారావు , శాసనాల సాయిరాం, నక్కల రవి గౌడ్, పాలెపు రాము , గుత్తా వంశీ , రమేష్ , మంద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధిత నిరుపేదలకు ప్రభుత్వమే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

**భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి.**




**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారంలో గూడు కోల్పోయిన నిరుపేదలకు ప్రభుత్వమే స్వయంగా పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బాధితుల పట్ల ప్రభుత్వం సానుభూతితో, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.రెక్కల కష్టంతో పైసాపైసా కూడబెట్టుకుని కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే కూలిపోవడంతో ఆ పేదలు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలకు ఇప్పుడు కేవలం ఖాళీ స్థలాలు చేతిలో పెడితే, మళ్లీ లక్షల రూపాయలు అప్పులు చేసి సొంతంగా ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత వారికి లేదని ఆయన గుర్తుచేశారు. అందుకే, ప్రభుత్వం మరింత ఉదార స్వభావంతో ఆలోచించి, ఇళ్లు కోల్పోయిన అర్హులైన బాధిత కుటుంబాలందరికీ 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' లేదా రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద నేరుగా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న పక్కా ఇళ్లనే మంజూరు చేయాలని కోరారు.లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎటువంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని, తద్వారా నిజమైన బాధితులందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఒకపక్క ప్రభుత్వ భూములను రక్షించే చర్యలు తీసుకుంటూనే.. అమాయకులైన పేదలకు నకిలీ పత్రాలు సృష్టించి అంటగట్టిన అసలు భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ మాఫియాపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పేదలను మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నప్పుడే ఇలాంటి మోసాలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు.వెలుగుమట్ల భూముల వ్యవహారంలో నిరాశ్రయులైన పేదలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగి, వారికి సొంత ఇళ్లు దక్కేంత వరకు భారతీయ జనతా పార్టీ వారికి అండగా నిలుస్తుందని, వారి పక్షాన పోరాడుతుందని సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చిట్యాల ఫిబ్రవరి 26( పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రం లో అంబేడ్కర్ చౌరస్తా వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో.. ఫిబ్రవరి 18 వ తారీఖున అగ్రకుల రెడ్లు... రజక కులస్తులైన నలుగురు సోదర సోదరీమణులపై దాడి చేయడం జరిగింది మరియు ఒక మాదిగ స్త్రీపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో రెండు నెలల పసిపాపని కాలితో తన్ని చంపడం జరిగింది. ఈ ఘోరమైన సంఘటనని నిరసిస్తూ,ఖండిస్తూ చనిపోయిన పాప ఆత్మ శాంతి కోసం... బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ & వివిధ ప్రజాసంఘాలు సంయుక్తంగా కొవ్వొత్తుల ర్యాలీని భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా చిట్యాల గ్రామ ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్, 4వ వార్డ్ సభ్యులు ఘౌటమ్ నవీన్ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా నాయకులు శీలపాక నాగరాజు లు మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో దాడి చేసిన రెడ్లశీదరిపై బలమైన సెక్షన్స్ అన్ని పెట్టి కేసును బలంగా నడిపించాలని వారికి సరైనటువంటి శిక్ష వేయకుంటే ప్రజల మధ్యన అహంకారపు రెడ్లకు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో. రజక సంఘం నాయకులు ఉప్పుల కిరణ్.మూసాపురి రవీందర్. పాండ్రాల స్వామి.మూసాపూరి కుమారస్వామి. మూసాపూరి కిషన్.కుమార్.ఉప్పుల తిరుపతి.ముసపురి రమేష్. వెజ్జు నాగరాజ్. శశి కుమార్ కత్తెరసాల స్వామి.రాయిని శ్రీను. బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ నాయకులు పుల్ల అశోక్.నేరెళ్ల రమేష్,.మట్టెవాడ కుమార్.చిలుముల శశి కుమార్.కృష్ణ.పర్లపల్లి వంశీ. బొడ్డు పాల్ చరణ్. దసారపు సృజన్. మహేష్. లడ్డునూరి ప్రభు.దూడపాక సరోత్తం. ఉయ్యాల రమేష్. పుల్ల సుమన్ .తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని టిఎన్జిఓ ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ సేవా సంస్థ ఉయ్ లవ్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం లభ్యత లేకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, అలాంటి సమయంలో స్వచ్ఛంద రక్తదాతల సేవ అమూల్యమని అన్నారు.వేసవి కాలంలో సాధారణంగా రక్తదాతల సంఖ్య తగ్గుతుందని, అయినప్పటికీ సేవా సంస్థలు ముందుకు వచ్చి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ స్వచ్ఛంద రక్తదానం చేసే వారి శాతం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్లెట్స్, రెడ్ సెల్స్‌గా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని వివరించారు. రక్తదానం చేయడం ఆరోగ్యపరంగా కూడా లాభదాయకమని, గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశముందని తెలిపారు.ఈ శిబిరంలో మొత్తం 200 మంది పాల్గొనగా, 122 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో యువత, స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవలో తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్ఓడి సందీప్, సంబంధిత అధికారులు, సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ ద్వితీయ భాష పేపర్1 పరీక్ష ప్రశాంతం

**జిల్లాలో16,525 మంది హాజరు -జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు**




**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లాలో నిర్వహించిన ఇంటర్ రెండవ సంవత్సరం ద్వితీయ భాష పేపర్1 పరీక్ష గురువారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా సాగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు తెలిపారు.జనరల్ మరియు ఒకేషనల్ కోర్సులు కలిపి మొత్తం 16,829 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా, 16,525 మంది పరీక్ష రాశారు. 304 మంది గైర్హాజరైనట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, పర్యవేక్షణను కట్టుదిట్టంగా అమలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదుకాలేదని, పరీక్ష పూర్తిగా ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన కేంద్రాధికారులు, ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

# వెలుగుమట్ల బాధితులకు అండగా రవిచంద్ర 600 మందికి భోజనాలు ఏర్పాటు



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నగర శివారు వెలుగుమట్లలో భూదాన్ బోర్డ్ భూముల్లో ప్రభుత్వం తొలగించిన గుడిసెల కారణంగా నిరాశ్రయులైన బాధితుల పరామర్శకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు (కేటీఆర్) గురువారం ఖమ్మం పర్యటనకు విచ్చేశారు. తమ గోడును వినిపించేందుకు, జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు బాధితులు పెద్ద సంఖ్యలో గుడిసెల వద్దకు చేరుకున్నారు.అయితే కేటీఆర్ పర్యటనలో స్వల్ప ఆలస్యం చోటుచేసుకోవడంతో అక్కడికి తరలివచ్చిన మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఆకలి దప్పికలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర వెంటనే స్పందించి మానవత్వం చాటుకున్నారు.ఘటనా స్థలంలోనే సుమారు 600 మంది బాధితులకు భోజనాలు శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం కల్పించారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన తమకు ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ఎంపీ రవిచంద్రకు బాధితులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టసమయంలో పార్టీ నాయకులు వెంటనే స్పందించి సహాయం చేయడం అభినందనీయం అని స్థానికులు పేర్కొన్నారు. వెలుగుమట్ల ఘటనపై రాజకీయంగా వేడెక్కుతున్న తరుణంలో, బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.





# ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

**పరకాల, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ను గురువారం హనుమకొండ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు కలిశారు. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి తగిన గుర్తింపు, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యమకారుల అభ్యర్థనలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, వారి డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, సందెల సునీల్, మాజీ కార్పొరేటర్ ల్యాదల్ల బాలు, గుర్రం రఘు ప్రభాకర్, మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా (చిరు), లక్కర్స్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా హామీల అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ:ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేం దుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్చాలను అందించారు. జిల్లా కలెక్టర్‌గా కలెక్టర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. హనుమ కొండ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్‌గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఈపీఎఫ్ఓ 'నిధి ఆప్కే నికట్' కార్యక్రమం ఉద్యోగులు, యజమానులు సద్వినియోగం చేసుకోవాలి

**• ప్రాంతీయ పీ.ఎఫ్. కమిషనర్ వై.డి. శ్రీనివాస్ పిలుపు**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న "నిధి ఆప్కే నికట్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పీ.ఎఫ్. కమిషనర్ వై.డి. శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 27న (శుక్రవారం) ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని మధు ఖాన్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు మరియు అవగాహన కార్యక్రమాలు అందించనున్నట్లు వివరించారు. ఉద్యోగులకు ఈపీఎఫ్ఓ ఆన్‌లైన్ సేవల వినియోగంపై ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పథకాలపై పూర్తి వివరాలు అందించనున్నారు.అలాగే పెన్షనర్లకు జీవన్ ప్రమాణ (డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్) నమోదు, పెన్షన్ సంబంధిత సమస్యల పరిష్కారం, క్లెయిమ్ స్థితి వివరాలు వంటి అంశాలపై ప్రత్యక్ష సహాయం అందించనున్నారు.ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ప్రధాన్ మంత్రి వికసిత్ భారత్ రోజ్గర్ యోజన పై కూడా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని సంబంధిత వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని ప్రాంతీయ పీ.ఎఫ్. కమిషనర్ శ్రీనివాస్ కోరారు.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**కల్లూరు, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో 11కెవి పోచారం ఫీడర్ మరమ్మత్తులు కారణంగా చెట్ల కొమ్ములను తొలగించే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీడర్ పరిధిలో పోచారం, మర్లపాడు, తెల్లగారం, చిన్న కోరుకొండి గ్రామాలకు సంబంధించి శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. లైన్ సమీపంలో క్రింద ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమం నిర్వహించబడుచున్నది అని అన్నారు. కాబట్టి సంబంధిత ప్రాంతాల ప్రజలు విద్యుత్ వినియోగదారులకు సహకరించగలరని కోరారు.

# ఖమ్మంలో దాతల భూములపై డేగకన్ను..

**బడా బాబుల విలాసాల కోసమే పేదల ఇళ్ల కూల్చివేతలు!**

**రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు.దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు.ఈ భూముల వెనుక ఉన్న చరిత్రను బీజేపీ నాయకులు మీడియాకు పూసగుచ్చినట్లు వివరించారు. 1954వ సంవత్సరంలో భూదాన ఉద్యమ స్ఫూర్తితో కల్వల రాజేశ్వరరావు అనే దాత పేదల నివాసాల కోసం సుమారు 62 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారని గుర్తుచేశారు. సర్వే నెంబర్లు 147, 148, 149 తదితర నెంబర్లలో ఉన్న ఈ భూములను అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం నుంచి మొదలుకొని, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు ఏ ఒక్కరూ పేదలకు పంచాలనే కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. దాతల ఆశయాలకు గండికొడుతూ, ఇప్పుడు ఆ భూములను ఆక్రమించి, పేదలను గెంటివేసి, బడా బాబుల విలాసాల కోసం ఖమ్మంలో 'జూబ్లీహిల్స్' తరహా కాలనీలను నిర్మించాలని మంత్రులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి మంత్రులు మూడు ప్రభుత్వాలు మారినా పదవుల్లో ఉంటూ పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర



ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆ లోటును పూడ్చుకునేందుకే ఇలాంటి భూముల అమ్మకాలకు తెరలేపిందని బీజేపీ నేతలు ఆరోపించారు. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ పన్నెండు నెలల కాలానికి సుమారు రూ. 2,30,000 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ. 1,40,000 కోట్లు మాత్రమే ఖజానాకు చేరిందని లెక్కలతో సహా వివరించారు. సుమారు 90 వేల కోట్ల రూపాయల రెవెన్యూ లోటులో ఉన్న ప్రభుత్వం, ఆ ఖాళీని భర్తీ చేసుకునేందుకు దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను సైతం అమ్ముకునే నీచమైన స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. పక్కా ఇళ్లు కట్టుకుని కోట్లు గడిస్తున్న కబ్జాదారులను వదిలేసి, పేదవాడి పూరిగుడిసెపై ప్రతాపం చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్, ఇతర పార్టీలు మైనార్టీలను, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ముస్లింలు, పేదల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసే నాయకులు, నేడు అదే ముస్లిం, మైనార్టీ పేదలకు చెందిన ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత వారిని వీధిన పడేయడం దారుణమన్నారు. పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.చివరగా, ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు బీజేపీ నేతలు సవాల్ విసిరారు. దమ్ముంటే, ఏ పాపం ఎరుగని పేదల ఇళ్లు కూల్చడం ఆపి, 1954 నాటి 'పహాణీ' (భూ రికార్డులు) ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆ 62 ఎకరాల భూములు ఎవరివి? ఎవరి కోసం ఇచ్చారో రికార్డులు బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. తక్షణమే ఈ కూల్చివేతలు ఆపి, నిరాశ్రయులైన పేదలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమం చేపడతామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మందడప సుబ్బారావు, నకిరికంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్,రవి రాథోడ్, నక్కల రవి గౌడ్, శాసనాల సాయిరాం, మందా సరస్వతి, రుద్రగని మాధవ్, పిల్లల మరి వెంకట్, పాలెపు రాము, నలమాస్ శ్రీనివాస్, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

**- నిరుపేదల ఇళ్ల కూల్చివేత అమానుషం**

**- తెలుగుదేశం జిల్లా నాయకులు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కరరావు**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వెలుగుమట్ల భూదాన్ భూముల స్వాధీనం పేరుతో నిరుపేద కుటుంబాల ఇళ్లను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నేతలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నేతలు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కరరావు లు మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుంటే ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే జేసీబీలతో ఇళ్లను కూల్చివేయడం అత్యంత అమానుషమని మండిపడ్డారు. రోజంతా కష్టపడి పని చేసే కూలీలపై దౌర్జన్యంగా వ్యవహరించి, రెండు వేల మంది పోలీసుల సహాయంతో ఉదయం ఒక్కసారిగా ఇళ్లను నేలమట్టం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిలువ నీడ లేకుండా బాధితులను రోడ్డున పడేసి, చిన్న చిన్న పిల్లలతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే పరిస్థితి కల్పించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గత ఎనిమిదేళ్లుగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతుంటే విద్యుత్ మీటర్లు ఎందుకు ఇచ్చారని, ప్రభుత్వ భూముల్లో భారీ నిర్మాణాలు చేపట్టవద్దని ముందే హెచ్చరించని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు రఘు ఈ ఘటనకు కులం రంగు పూయడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తం ఉందని అసత్య ప్రచారం చేయడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు, చంద్రబాబు నాయుడు హయాంలోనే తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది సొంతింటి కల నెరవేరిందని గుర్తుచేశారు. వేల ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించిన నాయకుడిపై ఇలాంటి ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జర్నలిస్టు రఘు, దాసరి శ్రీనివాస్ తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కన్నెటి పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, వెంకన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్

**● పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది**





**చిట్యాల ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని రెండు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను చిట్యాల సీఐ మల్లేష్ మరియు ఎస్సై శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించిన వారు, విద్యార్థులకు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.పరీక్షా హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని ఇన్విజిలేటర్లకు సూచించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున, పరిసర ప్రాంతాల్లో ఎవరూ గుమిగూడకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ఖమ్మం రగ్బీ బాలికలు

**మరుసటి సారి ప్రథమ స్థానం లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**


**ఖేలో ఇండియా వేదికపై కాంస్య పతకం సాధన అభినందనీయం**






**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో తృతీయస్థానం సాధించి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థినులను గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈసారి కాంస్య పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారు. రాబోయే పోటీల్లో మరింత కృషిచేసి గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రానికే గర్వకారణం కావాలి" అని ప్రోత్సహించారు. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్స్ రగ్బీ లీగ్ పోటీల్లో అండర్-15, అండర్-18 విభాగాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థినులు అపూర్వ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని సాధించడం ద్వారా తమ ప్రతిభను దేశానికి చాటారు. ఖమ్మం జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్-జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది క్రీడాకారిణులు పాల్గొని జట్టు భావన, క్రమశిక్షణ, పట్టుదలతో అద్భుత ప్రదర్శన ఇచ్చి తృతీయ స్థానాన్ని సాధించారు. కఠినమైన పోటీల మధ్య కూడా ధైర్యసాహసాలతో ఆడుతూ ప్రత్యర్థులను ఢీకొని విజయం సాధించడం ప్రశంసనీయం. ఈ విజయంతో ఖమ్మం జిల్లా క్రీడా రంగంలో మరో మైలురాయి నమోదైంది. విద్యార్థినుల కృషి, కోచ్‌ల మార్గదర్శనం, పాఠశాలల ప్రోత్సాహం కలిసి ఈ ఘనత సాధ్యమైందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో నిలిచిన ఈ విజయగాథ భవిష్యత్తులో మరిన్ని విజయాలకు నాంది కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య చౌదరి, జనరల్ సెక్రటరీ రఘు నాయక్, మేనేజర్ ఎస్. నాగేంద్రమ్మ, డీఎండబ్ల్యూఓ ముజైద్, ఆర్.ఎల్.సి ఎం.జె అరుణకుమారి, విజిలెన్స్ అధికారి సీతారాములు, ప్రిన్సిపాల్‌లు శైలజ, సావిత్రి, సీతామహాలక్ష్మి, ఎస్ఓ బండారు ఇందిర, పీఈటీలు ఎస్ నాగేంద్రమ్మ, పి ప్రేమరాణి, ఎస్.కె సైదాబీ, పిల్లలమర్రి సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు. జాతీయ వేదికపై మెరిసిన ఖమ్మం రగ్బీ బాలికలు ఇక ప్రథమస్థానం లక్ష్యంగా మరింత దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాయి. వారి విజయం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

# చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: ఏపీ డబ్ల్యూ జేఎఫ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తల్లా శ్రీనివాస్




**ఏపీ: అన్నమయ్య జిల్లా : పుంగనూరు: ఫిబ్రవరి 26 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మరియు నియోజకవర్గ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ తల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జర్నలిస్టులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం,జిల్లా నాయకులు జి ఆర్. మురళి,శివశంకర్ రాజు, నియోజవర్గ అధ్యక్షులు సైఫుల్లా, హిదాయతుల్లా, భాను మహర్షి, షామీర్ భాష, మంజునాథ్, కార్తీక్,కుమార్,రెడ్డి రాజా, తదితరులు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక



# ఒక్కటైన విజయ్ దేవరకొండ- రష్మిక





విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని ఝజ మెమెంటోస్ (ఏకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు.విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మెయింటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు.ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.





# మృణాల్‌తో సినిమా చేయాలనుంది : అల్లు అర్జున్


టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌తో కలిసి పనిచేయాలనే తన ఆసక్తిని బయటపెట్టారు. 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి ఉత్తమ నటుడిగా 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్న సందర్భంగా మృణాల్ పంపిన అభినందనలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఈ పరిణామంతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందా అనే చర్చ మొదలైంది.ఇటీవల జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రంలోని నటనకు ఉత్తమ నటుడి అవార్డును గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ ఆయనకు ప్రత్యేకంగా పూల బొకేతో పాటు ఓ అభినందన సందేశాన్ని పంపారు. "ప్రతి ప్రదర్శనలో మీరు చూపించే అంకితభావం, తీవ్రత, అద్భుతమైన ప్రతిభ నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ పురస్కారం మీకు అన్ని విధాలా అర్హమైనది" అని మృణాల్ తన సందేశంలో పేర్కొన్నారు.మృణాల్ పంపిన బొకే, నోట్‌ను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన బన్నీ, భవిష్యత్తులో ఆమెతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు తెలిపారు. "థ్యాంక్యూ సో మచ్ మృణాల్ ఠాకూర్. మీ అభినందన చాలా మధురంగా ఉంది. ఎప్పటికైనా మీతో కలిసి పనిచేయాలని ఆశిస్తున్నాను" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించకపోవడంతో బన్నీ పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప' ఫ్రాంచైజీలోని మూడో భాగంతో పాటు లోకేశ్ కనగరాజ్, అట్లీ దర్శకత్వంలో సినిమాలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్, అడివి శేష్‌తో కలిసి నటించిన 'డకాయిట్'

# 'విష్ణు విన్యాసం' ఈవెంట్‌లో నవ్వులే నవ్వులు



టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్, సహజ నటనతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు మరోసారి నవ్వుల పండుగ పంచడానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'విష్ణు విన్యాసం'. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు తనదైన శైలిలో చేసిన సందడి అందరి దృష్టిని ఆకర్షించింది.ఈవెంట్‌కు శ్రీవిష్ణు చేతిలో ఓ కోతి బొమ్మను పట్టుకుని రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టేజ్‌పై కూడా ఆ బొమ్మను వెంట ఉంచుకోవడంతో, దీని వెనుక ఉన్న కథేంటని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. దీనిపై శ్రీవిష్ణు స్పందిస్తూ సరదా వ్యాఖ్యలు చేశారు. "ఈ రోజు నా గ్రహస్థితి బాగోలేదని ఓ జ్యోతిష్యుడు చెప్పారు. అందుకే ఓ కోతి పిల్ల పక్కన ఉంటే అంతా మంచి జరుగుతుందని సలహా ఇచ్చారు. అయితే నిజమైన కోతిని తెచ్చుకుంటే కరుస్తుందేమోనన్న భయంతో ఈ బొమ్మను తీసుకొచ్చాను" అంటూ నవ్వులు పూయించారు. తన సినిమాలో కూడా జాతకాలను, గ్రహాలను బలంగా నమ్మే వ్యక్తి పాత్రలో నటిస్తున్నానని ఆయన చెప్పడంతో, ఇది సినిమా ప్రమోషన్‌లో భాగమని అందరికీ అర్థమైంది. ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ... 'విష్ణు విన్యాసం' ఒక హిలేరియస్ జాయ్‌రైడ్ అని అభివర్ణించారు. నిర్మాత సుమంత్ నాయుడు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందన్నారు. దర్శకుడు యదునాథ్ మారుతీ రావు చాలా కూల్‌గా సినిమాను అద్భుతంగా తీశారని ప్రశంసించారు. హీరోయిన్ నయన్ సారికకు ఈ చిత్రంతో మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా ఫస్టాఫ్ యువతకు, సెకండాఫ్ కుటుంబ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని, థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ పూర్తి సంతృప్తితో వెళతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# హుక్ స్టెప్ ను కాపీ చేశారా?



నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్స్ స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.

# అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది



రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.

.............